## 90. రామసీతారామ

పల్లవి:

రామ సీతారామ రఘురామ జయ రామా
రామ నా మనవి విని ఏమంటివి రామ ॥రామసీతా॥

చరణములు:

1. అపరాధిని నెపమెన్నక కృపజూడుము రామా
జపతపము జేసి గతి నెపమెరుగను రామా ॥ రామసీతా॥

2. పాపాత్ముడ బహుబాధల పాలైతిని రామా
ఏపారగ పెనుభూతము దాపాయెను రామా ॥ రామసీతా॥

3. కావరమున పర స్త్రీలను కనుగొంటిని రామా
ఏవిధముగ దుష్కర్మము లెడ బాపెదో రామా ॥ రామసీతా॥

4. ఇల సౌఖ్యం బధికంబని ఎంచితి రా రామా
కలకాలం బొక రీతిని గడుపవు గద రామా ॥ రామసీతా॥

5. అనుదినమును నెమ్మనమున కనుగొంటిని రామా
ఘన కోపిని బహు పాపిని మన జాలను రామా ॥ రామసీతా॥

6. సురవందిత భద్రాచల వర నిలయుడ రామా
కరుణ గలిగి రామ దాసుని కరుణించవె రామా ॥ రామసీతా॥

# 90. ఝంఝూటి రాగం - ఆది తాళం (తిస్రగతి)

28వ మేళకర్త హరికాంభోజి జన్యం - ఫ̣ధ̣సరిగమపదని - దపమగరిసని̣ధ̣ఫ̣ధ̣స

పల్లవి :

i. గప మగ రిమగ రిస సా ధ̣ ని̣ । సా సా స రి । రి స ని̣ ధ̣ని̣ఫ̣ ॥
రా. . మసీతా . రా . మ ర ఘు। రా మ జ య । రా . మా . . . ॥

ఫ̣ ధ̣ సా రీ రి పమ గమరి । గమ పాదప మగ । పమ గ రి సరి ॥
రా . మ నా మన వి విని . । ఏ . మం. . టి వి । రా . మ . . . ॥

ii. గప మ గ రిమగ రి స సా ధ̣ ని̣ । సరిగా రీ స రి । రిస ని̣ ధ̣ ని̣ఫ̣॥
రా. . మ సీతా . రా . మ రఘు । రా . . మ జయ । రా . మ . . . ॥

ఫ̣ధ̣ఫ̣ ధ̣స ధ̣ సరి స రి ప మ గమరి । గమ పాదప మ గ । పమగరి సరి ॥
రా . . మా. . నా . . మన వి విని . । ఏ . మం . టి వి । రా . మ . . . ॥
రామసీతా . . . .

చరణములు :

1. మగమా మమ గమపా పప । గమ ప ద ని ద । పాదప మాగా ॥
అ పరా ధి ని నెప మెన్నక । కృప జూ . డుము । రా . . మా . ॥

i. రి గ మ ప దని ద దప పమ గ మరి । రి గప మగరి । గ స సా ; ॥
జ ప త ప ము. . జే . సి . గ తి . । నె పమెఱుగను । రా . మా . ॥

ii. రి గ మ ప దని ద దప పమ గ మరి । రి గప మగరి । స ని̣ ధ̣ ని̣ స రి ॥
జ ప త ప ము. . జే . సి . గ తి . । నె పమెఱుగను । రా . మా . . . ॥
రామసీతా . . . .

(మిగిలిన చరణములు పై వలెనే పాడదగును)